

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు 8




- రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు చెల్లించాం
- 4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యం కొనుగోలు చేసిన మిల్లర్లు
- 15 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## కొనసాగుతున్న ఖరీఫ్ ధాన్యం

# సేకరణ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి , మొక్క జొన్న ,సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నల్గొండ జిల్లాలోని ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని,మరో 70కోట్లు చెల్లించాల్సి ఉందని, ధాన్యం సేకరణ సవ్యంగా జరుగుతున్నదని ,ఇటీవల వర్షాలకు దాన్యం సేకరణకు కొద్దిగా ఇబ్బంది కలిగినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. 4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేశారని ఆమె వివరించారు.పత్తి కొనుగోలుకు సంబంధించి పత్తి తేమను పరిశీలిం చేందుకు 83 తేమ కొలిచే యంత్రాలు కావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎల్- కేంద్రాలు నల్గొండ లోనే ఉన్నందున వీటిని కొనుగోలు చేసేందుకు అనుమతి కావాలని కోరగా, (మిగతా వార్త 2వ పేజీలో)

## రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

### మానవ తప్పిదాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి ,రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రౌడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి , (మిగతా వార్త 2వ పేజీలో)

## పరిమితికి మించి ప్రయాణికుల రవాణా చేస్తే చర్యలు

- గూడ్స్ వాహనాల్లో ప్రజా రవాణా చేయొద్దు
- వారం రోజుల్లో 70 కేసులు నమోదు చేశాం

ఎస్పీ కె. నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ లక్ష్యమని జిల్లా ఎస్పి నరసింహ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సినజాగ్రత్తల గురించి హెచ్చరిస్తు అవగాహన కల్పిస్తుదన్నారు . ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేసినా, పరిమితికి మించి ప్యాసింజర్ వాహనాలలో రవాణా చేసిన అలాంటి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో పరిమితికి మించి, గూడ్స్ వాహనాల్లో కూలీలను, ప్రజలను తరలిస్తున్న గత వారం రోజులుగా 70 వాహనాలను గుర్తించి జరిమానా కేసులు విధించడం జరిగిందని పలుమార్లు ఇలాంటి విదమైన కేసులు నమోదు అయితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హేచ్చరించారరోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించి ప్రజలు తమ ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణించాలని తెలిపారు. రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే పరిస్థితుల్లో ప్రయానించవద్దు అని కోరారు. ప్రతి ఒక్కరు రవాణా నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం పరిమితికి లోబడి వాహనాలలో ప్రయాణించ్చాలని తెలిపారు.

## ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్లగొండ పట్టణ కేంద్రంలో మెడికల్ కాలేజ్‌లో సోమవారం నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, "ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలి" అని, తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మేల్కొనాలని, సీనియర్లు, జూనియర్లు అని బేదం వీడనాడుతూ, "నేటి సీనియర్లు ఒకప్పుడు జూనియర్లు" అనే విషయం మరచిపోవద్దు" అని అన్నారు.

తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్‌కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మానసికంగా లేదా శారీరకంగా అవమానపరచడం, భయపెట్టడం, భయం కలిగేటట్లు చేయడం, వారి పట్ల అమర్యాదగా (మిగతా వార్త 2వ పేజీలో)

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్** :గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామ పరిధిలో ఉన్న లలిత పరమేశ్వరి కాటన్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి పత్తి కొనుగోళ్లు చేపట్టాలని మండల రైతులు కొప్పోల్ చౌరస్తాలో దేవరకొండ నల్గొండ ప్రధాన రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక రకాల కొర్రీలు పెట్టి జిల్లాలో 25 పత్తి మిల్లులు ఉండగా కేవలం 9 మిల్లులలో మాత్రమే సీసీఐ కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వారు ఆరోపించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోనే ఒకే ఒక పత్తి మిల్లు కొప్పోల్ లో ఉందని, కానీ ఇప్పటివరకు అది ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి ఒక్కో క్వింటాకి రూ. 2500 నుంచి 3000 వరకు నష్టపోతున్నారన్నారు. ధర్నా అనంతరం నల్గొండకు వెళ్లి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి రైతులు వినతిపత్రం అందించారు. ఈ నెల 13 వరకు సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి,మాజీ ఎంపిటీసీ మామిడి పరశురాం,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు,భైరవోణి నగేష్, బొల్లం శంకర్,పొగాకు యాదయ్య,నిమ్మల వెంకట్ రెడ్డి,బొల్లం నరేష్, బొల్లం జాని, సిగం బాలకృష్ణ,పెద్దిరెడ్డి సాయి రెడ్డి, పొగాకు అశోక్, అయితరాజు చిన్న, నర్సింగ్ శ్రీధర్, పాలోజు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతపనివారల సమస్యలను పరిష్కరించాలి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా గీతపనివారల సమస్యలను పరిష్కరించాలని గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం భువనగిరిలో జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు మండల గీతపనివారల సంఘం మండల కమిటీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గీతా పనివారలకు 13 కోట్ల ఎక్స్గ్రేషియాలను వృత్తిరిత్యా 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీతపని వారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మా, ఎర్ర నర్సింహ్మా, వీరమళ్ళ ముత్తయ్య, గంగాపురం సైదులు, కూనూరు నర్సింహ్మా, భూపతి నర్సింహ్మా, బత్తుల సత్తయ్య,నోముల వెంకటేష్, చెరుకు శివరాజ్, ఎర్ర బిక్షపతి, ఎర్ర సత్తయ్య, గంగాపురం యాదగిరి, గిరుకల ఢిల్లిబాబు, వీరమల్ల శేఖర్, గోపగోని గోపాల్, నోముల గోపాల్, చెరుకు లక్ష్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ లో గనుల భద్రతా వారోత్సవాలు



**పాల కీడు, మేజర్ న్యూస్:** పాలకవీడు మండలం లోని భవానీపురం డెక్కన్ సిమెంట్స్ లో 40 వ గనుల భద్రతా వారోత్సవాలను ఇన్స్పెక్షన్ టీమ్ కన్వీనర్ కే.నాగ తులసి రెడ్డి. టీం మెంబర్లతో కలిసి జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 న ప్రారంభమైన ఈ వారోత్సవాలు 15 వ తారీఖు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గనిలో పని చేసే వారందరూ వ్యక్తిగత భద్రతా పరికరాలను ధరించి, భద్రతా పని విధానాన్ని పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా గనిలో భద్రతా పరంగా జరిగిన అభివృద్ధి గురించి జీ.ఎం. కళ్యాణ చక్రవర్తి వివరించారు. ఈ కార్య క్రమములో గని సిబ్బంది , కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ ఆదిరెడ్డి



**కనగల్ మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సోమవారం చండూరు సీఐ ఆదిరెడ్డి సందర్శించి అలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ సముదాయాల యజమానుల ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు కిరువైపులా రోడ్డును ఆక్రమిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ముందుకొస్తున్నారని వివరించారు. దరోడ్డును ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని యాజమాన్లను హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఎస్సై రాజీవ్ రెడ్డి, ఆలయ ఈవో అంబ టి నాగిరెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ నల్లపోతే యాదగిరి, గోలి నర్సిరెడ్డి, సిబ్బంది ఉపేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీకర్, పోలీస్ సిబ్బంది, షాపులు యాజమాన్లు తపాల్గొన్నారు

## నూతన పంచాయతీ అధికారిగా ఇందూజ



**చింతపల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండల నూతన పంచాయతీ అధికారిగా ఎన్. ఇందూజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాదులో పనిచేసిన ఎన్. ఇందూజ ,గ్రూప్ 2 సెలెక్ట్ అయ్యి అందులో భాగంగా చింతపల్లి మండల నూతన పంచాయతీ అధికారిగా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.

## మహా ప్రదక్షణం ఫలితం కోటి సోమవారాల వ్రతానికి సమానం



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పరిధిలోని కొలనుపాక శ్రీ చండికాంబ సమేత స్వయంభు సోమేశ్వర ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని మహా ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ శక్తిపీఠం అధిపతి శ్రీ శ్రీ శ్రీ శివానంద స్వామి మాట్లాడుతూ కార్తీక మాసం సోమవారం రోజున సోమేశ్వరుని మహా ప్రదక్షిణ చేయడం వలన కోటి సోమవారాల వ్రతం చేసినంత ఫలితం లభిస్తుందిప్రతి భక్తుడు తప్పక ఒకసారి మహా ప్రదక్షిణలో పాల్గొనాలన్నారు. హరహర మహాదేవా నినాదాల తో ఆలయ పరిసరాలను మార్మోగించారు. కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలోలక్ష్మీప్రసాద్ రెడ్డి,ఐలయ్య,గంగుల శ్రీనివాస్,అంజయ్య,సోమయ్,చంద్రశేఖర్,గంగాధర్ భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కొనసాగుతున్న ఖరీఫ్ ధాన్యం సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందిస్తూ తక్షణమే అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు .

జిల్లాలో పత్తి సేకరణలో భాగంగా 23 కొనుగోలు కేంద్రాలకు గాను, 15 మిల్లులను ఇది వరకే ప్రారంభించడం జరిగిందని ,అయితే ఎల్ -1 కేంద్రాలలో 50% కొనుగోళ్లు జరిగితేనే ఎల్-2 కేంద్రాలు ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంటుందని,ఎల్ 1 ,ఎల్ 2 నిబంధనల విషయంపై ఆలోచించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నవంబర్ నెలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయవలసి ఉంటుందని, అందువల్ల అధికారులందరూ ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని అన్నారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్,హమాలి, సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని ,ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, పత్రికలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయం , పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్ ,ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్ ,డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం,పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, అడగుకారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు .రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు మాట్లాడారు.ంవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,మార్కెటింగ్ ఏడి చాయ దేవి ,జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఎస్ఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి,స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి ,వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి, ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సి డెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి , ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్కావడం జరిగింది, ఈ విషయంపై ఇరిగేషన్,నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు .మర్రి గూడ బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలని,చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొం డ పట్టణంలో క్లాక్ టవర్ ,వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్పుట్ల శ్రీనివాస్ ,ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టిసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ము సబ్ అహ్మద్, డీఎస్పీ కొలను శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, హాజరయ్యారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు రెండేళ్లు పూర్తి

**నేరేడుచర్ల మేజర్ న్యూస్‌:** బీసీ అభ్యున్నతికి పాటుపడతామని గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో నేటి ముఖ్యమంత్రి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి సరిగ్గా నేటికీ రెండేళ్లు పూర్తం ఖందని కానీ అమలకు నోచుకో పోవడం బాధాకరవని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, అన్నారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జ్యోతిరావు పూలే చిత్రపటం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొనిబీసీ సంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. .బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇచ్చి ఉన్నారని ముఖ్యంగా స్థానిక సంస్థల్లో, విద్యలో, ఉద్యోగంలో, ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామీ అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నాన్నారు. ప్రతి మండల కేంద్రంలో 50 దుకాణాలతో కూడిన షాపింగ్ మాల్స్ నిర్మాణం చేసి రైతు బజార్ మాదిరిగా బీసీ బజార్లు ఏర్పాటు చేసి చేతివృత్తుల వారికి ఉచితంగా దుకాణాలు కేటాయి స్తామన్న వాగ్దానం కూడా అమలు కాలేదన్నారు. బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని,,రాజీవ్ వికాసం పేరు తో ఇంటర్వ్యూ నిర్వహించి ఆ పథకాన్ని అటకెక్కించారని వారు విమర్శించారు. ఈకార్యక్రమంలో రాపోలు నవీన్ కుమార్, బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి



సుందరయ్య .ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్ బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ అమరారపు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పెద్దపంగ సురేష్ బాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడపల్లి అరుణ్ కుమార్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి పుల్లారావు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్, తక్కెళ్ళ నాగార్జున బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చంద్రయ్య గౌడ్ మురళి సత్యనారాయణ రాంప్రసాద్ ఎర్రమాద సైదులు నామ రవి చిట్టిప్రొలు శ్రీను షేక్ నబులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**బీబీనగర్,మేజర్న్యూస్:** మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్నల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి విగ్రహ పునర్ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో బొక్క జైపాల్ రెడ్డిని శాలువ తో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,చైర్మన్ కావడపు శివారెడ్డి,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,దండెం ప్రభాకర్,మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్,గ్రామ శాఖ అధ్యక్షుడు దండెం వెంకటేష్,బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంగళ భాస్కర్ రెడ్డి,కందాడి భూపాల్ రెడ్డి,మూల స్వామిగౌడ్,బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచిమట్ల వంశీ గౌడ్, ఆకుల సాయి,భాను,మునిగళ్ళ మధు,జక్కి నర్సింహ,భక్తులు పాల్గొన్నారు.

## పోషకాహార కిట్లు పంపిణీ



**చింతలపాలెం మేజర్ న్యూస్‌:** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం క్షయ వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న రోగులకు జువారి సిమెంట్ సంస్థ ఆధ్వర్యంలో పోషకాహార కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సీత మహాలక్ష్మి మాట్లాడుతూక్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, కానీ దీని కోసం మందులను క్రమం తప్పకుండా, సూచించిన కాలపరిమితిలోనే తీసుకోవడం అత్యంత అవసరం అని తెలిపారు. జువారి సిమెంట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజా సేతురామిరెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషికి తాము సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జువారి సిమెంట్ ఫ్యాక్టరీ లైజనింగ్ ఆఫీసర్ లుగేంద్ర పిళ్ళై, సూపర్వైజర్ రాజకుమార్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బందెల రాములు, ఫార్మసీ ఆఫీసర్ జె. రాజేష్, ఎంఎల్హెచ్‌పిలు టి. నిఖిల్, ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు

### రోడ్డుపై బైఠాయించిన మహిళలు



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాకలో 1వ వార్డు బస్టాండ్ వెనుక జంగాల కాలనీలో నెల రోజులుగా బోర్‌వాటర్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారం కోసం మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.( గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం,పైప్‌లైన్ దెబ్బతినడం వల్ల నీటి సరఫరా ఆగిపోయిందని,దానికి అవసరమైన 120 మీటర్ల పైప్ వేయడానికి నిధులు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు .ఎవరూ పట్టించుకోవడం లేదనీ,అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి మాకు తక్షణం నీటి సరఫరా అందించాలని ఆవేదన వ్యక్తం చేశారు.వార్డు ప్రజలు తమ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్వప్న, బాలమణి, సత్తెమ్మ, లచ్చుమ్మ,రమ్య,మంజుల, మంగమ్మ, రజిత,అనిత,చెండెమ్మ,విజయలక్ష్మి,రాజిరెడ్డి,చంద్రమౌళి గౌడ్,నరసయ్య,కిష్టయ్య,విశ్వనాథం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల మందులు పంపిణీ చేయాలి



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్** :గొర్రెల మేకలకు ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలనిగొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు బుడుమ శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఉచితంగా గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తాగించకపోవటం వల్ల తప్పని పరిస్థితిలో గొర్రెల పెంపకందారులు వేలాది రూపాయలు వెచ్చించి,ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసి వాడుతున్నారన్నారు.ఫలితంగా నట్టల నివారణ జరగటం లేదని.క్రమంగా జీవాల్లో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుందన్నారు. గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాసాల మల్లేశం, ఉపాధ్యక్షులు మోటే రమేష్, గుజ్జె కృష్ణ, డోకూరి కృష్ణ, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**బీబీనగర్,మేజర్,న్యూస్:** హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మండల కేంద్రంలోని శివాలయంలో పంజాల రాకేష్ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్లాం గురుస్వామి సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలాదారులకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ పూజలో గురుస్వాములు ఆగమయ్య గౌడ్, రెడ్డబోయిన మహేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, రవీందర్ రెడ్డి,లక్ష్మణ్, కాసుల రఘునందన్ గౌడ్, తుమ్మల నరసింహారెడ్డి,ఎలుగుల నరేందర్,పెరబోయిన బస్వరాజ్ యాదవ్,పంజాల సదానందం గౌడ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం




**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్‌:** నాగార్జునసాగర్ ఎంజేపీ గురుకుల పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ పెరుమాళ్ళ రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 అండర్ 19 క్రీడా పోటీలను ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సాగర్లోని బీసీ గురుకుల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా విద్యాధికారి బిక్షపతి, ఆర్ సి ఓ స్వప్న మరియు డిసిఓ సంధ్య తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ క్రీడా పోటీలలో 14 కళాశాలలో 16 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొంటారని, క్రీడా పోటీలకుఇప్పటికే పూర్తి చేసినట్లు వివరించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాలి



**చిట్యాల, మేజర్ న్యూస్‌:** చిట్యాల మండలంలోని గుండ్రా0పల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం దివిస్ లేబరేటరీస్ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను , కంటి అద్దాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ దివిస్ లేబరేటరీస్ వారు విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పరిశోధన పరికరాలు వాటితో పాటు విద్యార్థులు ఆరోగ్యం కోసం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు హేమలత, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ ,జీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



**మునగాల,మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని ఆకుపాముల లోని మాంటిస్సోరి పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సోమవారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొని,మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు, మానసిక స్థైర్యాన్ని సమస్యలను అధిగమించే ధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. . ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు,అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపల్ లీమా రోస్, డైరెక్టర్ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుల్ మునీర్,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, సత్యం, కృష్ణ, నాగార్జున విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి అధికారులకు వినిత పత్రం



**త్రిపురారం, మేజర్ న్యూస్:**పెద్ద దేవులపల్లి గ్రామ పరిధిలో సాగర్ ఎడమ కాలువ పరిధిలోని పెద్ద చెరువు, చిన్న చెరువు లో నుండి వెళుతున్న మేజర సాగర్ ఎడమ కాలువ యొక్క నీటిని ఈనెల 5న నాడుఎన్ ఎస్ పిఅధికారులు ఆలోచన లేకుండా నిర్లక్ష్యం వహించి ముది మాణిక్యం చిన్న తూము వద్ద రిపేరు చేయుటకు కోసం ఎన్ ఎస్ పి అధికారులు రెండు చెరువులు వాటరు ఖాళీ చేసినారు.దీంత మత్స్య కార్మికులు ఏళ్ల తరబడి పెంచుకున్న చేపలు దిగువకు వెళ్ళిపోవడం వల్ల 900 మంది మత్స్య కార్మికుల బతుకులు రోడ్డున పడడం పూర్తిగా జీవనపాధి కోలిపోవడం జరిగింది.కావున ప్రభుత్వం తక్షణమే మత్స్య కార్మికులను ఆదుకోవాలని జీవనోపాధి కోల్పోయిన మత్స్య కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని.అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా ఈరోజు జిల్లా కలెక్టర్ కి అదేవిధంగా మత్స్య శాఖ అధికారికి ఏడి కి వినత పత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రం ఇచ్చినవారు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సింగం ముత్తయ్య, సెక్రెటరీ అంబటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి



**నూతనకల్, మేజర్ న్యూస్:** కల్లుగీత కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 28 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్ కోరారు. సోమవారం మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదనెమల గ్రామంలో పాల్గొని మాట్లాడుతూ గీతన్నలు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వృత్తి పింఛను 4 వేలకు పెంచి ఇవ్వాలని,ఎక్స్ గ్రేషియా10లక్షల రూపాయలకు పెంచి ఇవ్వాలని, 569 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రతి సొసైటీ సభ్యులకి కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కేజీ కేస్ అధ్యక్షులు మొగుల్ల ఉప్పలయ్య,పెదనెమిల సొసైటీ అధ్యక్షులు గుండ గాని రమేష్,బాషినపెల్లి మల్లయ్య, గడ్డమీది వెంకటేశం,గుర్రం వెంకన్న,బాషినపెల్లి వెంకన్న, రమేష్, గోడిశాల సాయిలు, మొలుగూరి వెంకన్న,దూసరి అబ్బయ్య,తొణుకునూరు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్త జనసందోహం



**హాలియా ,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అహల్య పట్టణంలో వెలసిన శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా తెల్లవారు జాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు వినోద్ శర్మ, ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దివ్య దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు, ఏర్పాట్లను చేశారు.

## అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు



**చిట్యాల, మేజర్ న్యూస్:** ప్రజా కవి అందెశ్రీ అకాల మరణం పట్ల ప్రజా నాట్య మండలి జిల్లానాయకులు జిట్ట నగేష్ సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన పోరాటానికి అందెశ్రీ రాసిన పాటలు, రచనలు యువతను, ప్రజలను ఉత్తేజ పరిచాయని అన్నారు."జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన కేతనం..", మాయమై పోతున్నడమ్మా.. మనిష న్నవాడూ.. ఓ..మచ్చుకైనా లేదు చూడూ.. మానవత్వం ఉన్న వాడూ.." లాంటి ఎన్నో రకాల పాటలను ప్రజలు ఆలోచనలకుఅనుగుణంగా వ్రాసి, పాడిన గాయకుడు అని కొనియాడారు.వారి మరణం కవులకు, కళాకారులకు,సాహితీ వేత్తలకే కాకుండా యావత్ అభ్యుదయ భావాలు కలిగిన వారందరికీ తీరని లోటని అన్నారు.

## అందెశ్రీ మృతి పట్ల సంతాపం తెలిపిన గుత్తా



**నల్గొండ జిల్లా బ్యూరో,** మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజా గాయకుడు అందెశ్రీ అకాల మరణం పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు . అందెశ్రీని కోల్పోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటని ఆయన తెలిపారు. ఆయన తన రచనలద్వారా సమాజంలో చైతన్యం కలిగించారని సుఖేందర్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" ను రాసిన అందెశ్రీ మరణంతో సాహితీ లోకం శోకంలో ఉందన్నారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సానుభూతి ప్రకటించారు.

## మినీ ట్యాంక్ బండ్ పనులను పూర్తి చేయాలి




**భూదాన్ పోచంపల్లి** మేజర్ న్యూస్:ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు తెచ్చుకున్న భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ పనులను వెంటనే పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. సోమవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ప్రపంచంలోనే పర్యాటక కేంద్రంగా భూదాన్ పోచంపల్లికి అనేకమంది విదేశాల నుండి పర్యాటకులు వస్తుంటారు, కనీసం పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా పాలకులు విఫలమయ్యారన్నారు. వెంటనే మినీ ట్యాంక్ బండ్ పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, జిఎంపిఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ యాదగిరి, సన్నీ, శ్రీకాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**చిట్యాల,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఏనుముల తిరుపతి రెడ్డి కూతురు రచన - అన్షుమాన్ ల వివాహ రీసెప్షన్ హైదరాబాద్ లోని సవాయా కన్వెన్షన్ లో జరిగింది ఈ కార్యక్రమానికితెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రజక సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక..



**నూతనకల్, మేజర్ న్యూస్:**నూతనకల్ గ్రామ రజక సంక్షేమ సంఘం నూతన కమిటీని సోమవారం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరమల్ల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా వీరమల్ల యాదగిరి,ప్రధాన కార్యదర్శి గా మైలారపు శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన రజక సంక్షేమ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల మల్లయ్య,విశ్వనాథం,శ్రీను, నలుగూరి వంశీ,సంఘం గణేష్,నెల్లుట్ల రాము,వీరమల్ల వెంకటేష్,భాను,ఓరుగంటి మహేష్ పాల్గొన్నారు.

# వెంచర్ల పేరుతో పడావుబెట్టిన భూములను పేదలకు పంచాలి



**ఆలేరు మేజర్ న్యూస్:** వెంచర్ల పేరుతో వందలాది ఎకరాల భూములను పడావు బెట్టారని,ఆ భూములన్నింటినీ పేదలకు పంచాలని,ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాదారు పాస్‌బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న జూకంటి పౌల్ మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో పంటలు పండుతున్న పచ్చటి పొలాలను వెంచర్ల పేరుతో పడావేబెట్టి, ప్రజలను ఉపాధి లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఇప్పటికైనా ఆభూములను పేదలకు పంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోఆభూములపై పోరాటంచేసిపేదలకు పంచుతాంఅని హెచ్చరించారు. నవంబర్ 16వ తేదీ నుంచి గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికుల సమస్యలపై అధ్యయ నం చేసి,ప్రజలను సమీకరించి పోరాటాలు చేపడతామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు కేతవత్ లక్ష్మి, మండల కమిటీ సభ్యులు గ్యార అండాలు,అశోక్,భాస్కర్,పుట్టల రత్నం, మధ్య బోయిన ఉప్పల య్య,మడిపల్లి ఉప్పలయ్య,ఎలగందుల రాములు పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతి పట్ల సంతాపం



**గుండాల, మేజర్ న్యూస్ః**అందెశ్రీ మృతి పట్ల పెండెం. సత్యనారాయణ,లక్ష్మీ (పెండెం ఫౌండేషన్ చైర్మన్ అమ్మ యాది) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందే శ్రీ రాసిన 'జయజయహే తెలంగాణ' గీతం రాష్ట్ర ఏర్పాటులో సబ్బండ వర్గాలకు ఒక్కతాటి మీదకు తీసుకొచ్చి ప్రజల్లో స్ఫూర్తిని నింపిందని ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తు.ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందె శ్రీ (అందె.ఎల్లయ్య) మరణం పట్ల బ్రాహ్మణపల్లి గ్రామంలో బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యం. సుధాకర్ మహేశ్వరి, బసవ. లింగం, దొంతరబోయిన. శ్రీను, పరుషరాములు, రాము, రేవతి, బాలహంస, నర్సయ్య విష్ణు, చిత్రపటానికి పులమాలలు వేసి సంతపవ్యక్తం చేశారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**నడిగూడెం మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజ మార్గమని ,సమన్యాయం సత్వర పరిష్కారం అవుతుందని యస్ఐ జి అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పత్రికల వారితో మాట్లాడుతూ క్షణికావేశంలో, చిన్న చిన్న పొరపాటులతో జరిగిన ఘర్షణలు వలన నమోదైన కేసులను ఈ 15 న కోదాడ కోర్టు నందు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ లో రాజి పెట్టుకోవచ్చని తెలిపారు. కక్షిదారులందరూ స్పెషల్ లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

## దుగ్యాలకు చేరుకోవాలంటే అందర్నీ వెంటాడే రోడ్ల భయం..



**పీఏ పల్లి, మేజర్ న్యూస్ః** పీఏ పల్లి మండలంలో పలు గ్రామ ప్రజలు మండల కేంద్రానికి అధిక సంఖ్యలో రాకపోకలు జరిగే మార్గంలో దుగ్యాల అనే గ్రామం పరిధిలోకి వచ్చే ప్రయాణికులు ప్రజలు పాదచారులు గ్రామం చుట్టూ ఉన్న రోడ్లను చూసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామం చుట్టూ ఉన్న రోడ్లన్నీ గుంతల మయంగా ఉండటంతో వాహనదారులు పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామానికి చుట్టూ ఉన్న వద్దిపట్ల రోడ్డు తిరుమలగిరి రోడ్డు ఏ కే బి ఆర్ అక్కంపల్లి రోడ్డు మండల కేంద్రమైన పీఏ పల్లి రోడ్డు పూర్తిగా వందల మీటర్ల కొద్ది రోడ్లన్నీ గుంతల గుంతలుగా ఏర్పడగా వాహనదారులు పాదచారులు ఇబ్బందులకు గురవుతూ రాత్రివేళ అయితే పాదచారులు పడుతున్న ఇబ్బందులు వర్ణించలేనివన్నారు. ఇటీవల వారాలు తరబడి కురిసిన వర్షాలకు మండల కేంద్రం నుండి దుగ్యాల గ్రామానికి ఏకే బిఆర్ కట్టకింది రోడ్డు పెద్ద మొత్తంలో గుంతలు ఏర్పడగా ఇరువైపులా నీటి నిలువలలో అడవిని తలపించే గుబురుగా పెరిగిన జమ్ముతో ఆ ప్రాంతమంతా అడవి లాగ మారడంతో ప్రయాణికులు ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు.సంబంధిత అధికారులు రోడ్ల మరమ్మతులకు తగిన చర్చలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శి కారు అద్దాలు ధ్వంసం



**మునుగోడు,మేజర్ న్యూస్**:మండలంలోని పులిపలుపుల గ్రామ పంచాయతీ కార్యదర్శిపై బీరెల్లిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దుర్భాషలాడి, కారు అద్దాలు ధ్వంసంచేసిన ఘటనమండలంలోని పులిపల్పులలో చోటుచేసుకున్నది. స్థానికులు, కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం పులిపల్పుల కార్యదర్శిగా పని చేస్తున్న చిత్రం రమేష్ బీరెల్లిగూడెం గ్రామానికి కూడా ఇంచార్జి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు.అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి పంచాయతీ అనుమతులు లేకుండా, అక్రమంగా గుడిసె నిర్మాణం చేపట్టాడు. దీనివల్ల రోడ్డుపై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పంచాయతీ కార్యదర్శి పలుమార్లునోటీసులు జారీచేసి, ఆనిర్మాణాన్ని తొలగించాలని హెచ్చరించినారు. అయినాపట్టించుకోకుండా, ఇంకాఎక్కువగా నిర్మాణం కొనసాగించడంతో, కార్యదర్శి అడ్డుపడటానికి వెళ్లారు.దీంతో ఆవ్యక్తి విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శిపై దుర్భాషలాడుతూ, గ్రామ పంచాయతీ ముందున్న కారు అద్దాలను ధ్వంసం చేశాడు. వెంటనే కార్యదర్శి స్థానిక మునుగోడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్థులు పంచాయతీ అధికారులపై దాడి జరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం



**చౌటుప్పల్,మేజర్ న్యూస్** :పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను చైర్మన్ మీలా మహాదేవ్ సోమవారం ప్రారంభించారు.కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్ గుప్త, పుర వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వాణిజ్య వేత్త బోనగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య హాజరయ్యారు.కార్యక్రమంలో పిఐసి చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,ఎఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్లు బోడిగే బాలకృష్ణ, కామిశెట్టి భాస్కర్,లింగస్వామి, పరమేష్, పోలోజు శ్రీధర్ బాబు, కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు కామిశెట్టి వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటచలపతి, శ్రీనివాస్,బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మన్ కక్కిరేని శేఖర్,మీల సందీప్, ఏపూరి శ్రవణ్, అప్పం శ్రీనివాస్, పటేల్ నర్సింహా రెడ్డి, తోట శ్యాంప్రసాద్, పోసుగోటి నిర్మల, భాస్కర్ పాల్గొన్నారు.

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అల%శీ%కరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## లక్ష్మమ్మకు నివాళులర్పించిన సత్తయ్య

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఆమనగంటి లక్ష్మమ్మ మృతదేహానికి నార్కట్ పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొమ్మనబోయిన రాజుతదితరులు పాల్గొన్నారు, ఆమనగంటి వెంకన్న, ఆమనగంటి ఐలయ్య, ఆమనగంటి నరేష్,తెలుసూరి నరసింహ, దూదిమెట్ల వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాసం వేడుకలు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో కార్తీకమాస వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం సోమవారం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ వివిధ రకాల ఫలాలతో ధ్యాన ముద్ర ఈశ్వరుడి అలంకరణ గావించారు. ధ్యానముద్రలో ఉన్న ఈశ్వ రుడిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆల య చైర్మన్ అనంతుల గణేష్,రామ లింగయ్య,ధర్మకర్తలు అనంతుల శ్రీనివాసు, అనంతల దుర్గాప్రసాద్, అనంతుల సూర్యనారాయణ పాల్గొన్నారు.

సూర్య



# అధికారులు సేవా భావంతో పనిచేయాలి

## ఆలయ ఈవో వెంకటరావు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట నందు కార్యనిర్వహణాధికారి ఆలయ వివిధ విభాగాలలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, భక్తుల సౌకర్యార్థం కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు, సేవలను సమీక్షించారు. ప్రోటోకాల్ విభాగంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ప్రోటోకాల్ వ్యక్తులకు అందజేస్తున్న సౌకర్యాల విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ సౌకర్యాలు వినియోగించే వ్యక్తుల సంఖ్యను పరిమితం చేయాలని, సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం, శనివారం భక్తుల కోసం ఉచిత దర్శన పథకం కింద స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్న దృష్ట్యా, వీరికి మరింత సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శివాలయంలోభక్తుల సౌకర్యార్థం నూతనముగా "ప్రసాద వితరణ కార్యక్రమం" ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ సోమ వారం శివాలయంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయబడుతుందన్నారు. ప్రసా దం తయారీ విభాగాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందర్శించి, ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, ప్యాకేజింగ్ మొదలైన అంశాలను సవివరంగా పరిశీలించారు. భక్తులకు అందించే ప్రసాదం రుచికరంగా, నాణ్యతతో, పవిత్రతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం టికెట్ కౌంటర్లను పరిశీలించి, అక్కడి సిబ్బంది పనితీరును పరిశీలించి భక్తులతో మమేకమయ్యారు. భక్తుల అభిప్రాయాలను విన్న తరువాత, టికెట్ జారీ విధానంలో వేగం,సమర్థత పెంచాలని సూచించారు. కియోస్క్ యంత్రాల పనితీరును కూడా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులతో మాట్లాడగా, ఇట్టి కియోస్క్ వాడకం వల్ల క్యూలైన్లలో వేచిచూడే సమయం గణనీయంగా తగ్గిందని, త్వరితగతిన సేవలు అందుతున్నాయని భక్తులు సంతృప్తిని వ్యక్తపరిచారు. సోమవారం రోజు పాతగుట్ట ఆలయాన్ని సందర్శించి, అక్కడి నిర్మాణాలు, భక్తుల సౌకర్యాలు మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పైకప్పు మరమ్మత్తులు, చిన్నపాటి పనులు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కింది పనులను పాతగుట్ట ఆలయం నందు ప్రారంభించేందుకు ఆమోదం తెలిపారు. 1. కొత్త అధాల మండపం నిర్మాణం. 2. ఆంజనేయ స్వామి ఆలయం పునరుద్ధరణ. 3. గుండం మరియు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే మెట్ల వద్ద రైలింగులు మరియు షెడ్ ఏర్పాటు. 4. ఆలయ పరిసర ప్రాంతంలో కాంపౌండ్ గోడ, సంబంధిత సౌకర్యాల నిర్మాణం.కార్యనిర్వహణాధికారి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది భక్తసేవలో క్రమశిక్షణ, పరిశుభ్రత, నాణ్యత, సేవా భావంతో పనిచేయాలని సూచిస్తూ, యాదగిరిగుట్ట దేవస్థానం గౌరవం, పవిత్రత, భక్తుల విశ్వాసం నిలబెట్టే దిశగా చర్యలు కొనసాగాలని ఆదేశించారు.

## ఎనుముల జగదీశ్వర్ రెడ్డికి స్వాగతం పలికిన పాశం శ్రీనివాస్ రెడ్డి

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :



మిర్యాలగూడలో రైస్ మిల్లు ఓపెనింగ్ కార్యక్రమానికి వెళ్తుండగా మార్గ మధ్యలో నార్కట్ పల్లి శివారులో ఉన్న హెూటల్లో మాజీ ఎంపీటీసీ జిల్లా ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఎనుముల జగదీష్ రెడ్డి కి స్వాగతం పలికారు . హెూటల్లో అరగంటసేపు ఆగి తేనేటి విందు స్వీకరించి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చాల్ గౌడ్. జేరిపోతుల భరత్ గౌడ్. వేములనరసింహ గౌడ్. రామ్ రెడ్డి. తెలుసూరి నరసింహ, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఆలేరు, మేజర్ న్యూస్:** పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత.ఆలేరు పట్టణానికి చెందిన మయూరి వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల అనిత మాట్లాడుతూ పేద కుటుంబాల సంతోషంలో భాగం కావడం మాకు ఆనందంగా ఉంది.ప్రతి ఒక్కరి జీవితంలో సంతోష క్షణాలు రావాలని ఆశిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎ.ఎజాస్,కల్వకుంట్ల లోకేష్, పాము అనిత సోనీ,7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్, గడ్డమీద సాయినాథ్,మొరిగాడి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం పూర్వజన్మ సుకృతం అని కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకుడు బత్తుల విప్లవ్ పేర్కొన్నారు.పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకుడు బత్తుల వాణి-విప్లవ్ కుమార్ దంపతులచే అన్నప్రసాదం నిర్వహించారు.కార్యక్రమంలో తొర్పునూరి నర్సింహా,గురుస్వామి చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు,చేవగోని మహేష్, మార్గం శేఖర్, ఆందోజు సన్నిద్, రాజు, దాసరి మురళి, బంధరపు శివ, చెరుకు చైతన్య, నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా, పాక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గర్లో ముప్పిడి కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన ఓంకార్ డయాగ్నొస్టిక్ సెంటర్లు నార్కట్ పల్లి అయ్యప్ప గుడి చైర్మన్ గురు స్వామి బెల్లి వెంకన్న యాదవ్ సోమ వారంనాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి మోహన్, పర్రిపాటి లింగస్వామి, బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, వడ్డేపల్లి నాగరాజు, నడింపల్లి మహేష్,మందరవి,అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలో ప్రయివేట్ హాస్పిటల్‌లో ఒక పెద్దావిడ కు రక్తం తక్కువగా ఉంది అత్యవసరం గా ఏ పాజిటివ్ రక్తం కావాలి అని నిజాం జనచైతన్య ట్రస్ట్ నిర్వాహ కులు అయినా పారా.సాయి, పిల్లి. శివశంకర్ లకు సమాచారం ఇవ్వ డంతో వెంటనే స్పందించి జనచైత న్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కటారి లిఖిత్‌తో మాట్లాడి, రక్తదానం చేపించ డం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పారాసాయి మాట్లాడుతూరక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చన్నారు.

## గొర్రెల, మేకల పెంపకదారుల సమస్యలను పరిష్కరించాలి




**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** గొర్రెల పెంపకదారుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల పశువైద్యధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డికి జీఎంపిఎస్ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు.గత రెండు ఏళ్ల నుండి నట్టల నివారణ మందులు ఇవ్వకపోవటం, గొర్రెలు అభివృద్ధి చెందక పింక్ పెంపకదారులు పలు ఇబ్బందులు పడుతూ ప్రైవేటు మెడికల్ షాప్ లను ఆశ్రయిస్తూ మందులను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ వ్యాక్సినేషన్ అందించాలని శ్రీధర్ రెడ్డి ని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు బండారు నరసింహ, మండల అధ్యక్షుడు భీమనగోని బాలరాజు,గజ్జి పాండు,గడగోటి జంగయ్య,బాలం పవన్, బెడద ప్రకాష్, బొంత వెంకటేశం, పర్ని శీను రెడ్డి, అరిగే మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

## నింగికేగిన విశ్వమానవుడు

**హాలియా, మేజర్ న్యూస్:** ప్రజల హృదయాలల్లో తన పదాలను శాశ్వతంగా ఉదయింపచేసిన పాటల పండితుడు నిరంతర అక్షర కృషీవలుడు పదయోధుడు డా. అందెశ్రీ మాయమైపోతున్న మనిషిలోని మసకబారిన మానవీయ విలువలను అచెంచెల స్థితిగతులను మృదువైన తన అక్షర అందెలతో తట్టిలేపిన అగ్నికెరటమని యువశక్తి కళాబృందం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, యావత్ దళిత సంఘ నాయకులు నామ లింగయ్య, మోటమారి వెంకటేశ్వర్లులు సంతాపాన్ని తెలిపారు.

## ఆలయాలలో కార్తీక పూజలు



**నూతనకల్, మేజర్ న్యూస్:** కార్తిక మాసం ను పురస్కరించుకొని మండలంలోని దేవాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయం,పెదనెమిల శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వేకువజామున ఆలయానికి చేరుకొని ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆలయ పూజారి శ్రీరామ్ శర్మ స్వామివారికి అభిషేకాలు చేశారు.

# ఏరియా ఆసుపత్రిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జాజు గళ్ళ ముత్తయ్య

**తుంగతుర్తి మేజర్ న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జాజు గల్ల ముత్తయ్యప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. రోగులు తాగటానికి మంచినీళ్లు లేవన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కుక్క కాటు మందు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో ఎక్స్ రే సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జనరేటర్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే



జనరేటర్ సౌకర్యం కల్పించాలన్నారు.మందుల కొరతను నివారించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కడెం కుమార్,దేవరకొండ యాదగిరి, బోనాల వెంకన్న, మడిపెద్ది యాదగిరి, కండే బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




**మునుగోడు,మేజర్** న్యూస్:మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం మునుగోడు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు నకిరేకంటి యాదయ్య, జనిగల సైదులు, కాంగ్రెస్ నాయకులు సైదులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా.. ఉల్లిగడ్డల బస్తాలు ఎత్తుకు వెళ్ళిన ప్రయాణికులు



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ : విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఉల్లిగడ్డల లారీ నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామం వద్ద బోల్తా పడింది. అయితే అటుగా వెళుతున్న ప్రయాణికులు ప్రవర్తించిన తీరు విస్మయానికి గురిచేసింది. ఓవైపు లారీ బోల్తా పడి డ్రైవర్ క్లీనర్ ఇబ్బందుల్లో పడి ఉంటే జనాలు మాత్రం ఒక్కసారిగా లారీ వద్దకు చేరి అందులో ఉన్న ఉల్లిగడ్డల బస్తాలను ఎత్తుకు వెళ్లారు. కామినేని విద్యాపీఠ్ స్కూల్ బస్సు గుద్ది లారీ బోల్తా పడింది. బస్సులో ఉన్న విద్యార్థులకు దెబ్బలు తగలగా కామినేని దవఖాన లో చేర్పించి వైద్యం చేపించారు. లారీ డ్రైవర్ క్లీనర్ కు చిన్నచిన్న గాయాలు కావడంతో నల్గొండ దవఖాన కు అంబులెన్సులో పంపించినారు.

## జన నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** జన నివాసాలలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ జిల్లా సూపర్డెంట్ విష్ణుమూర్తికి, స్థానిక సీఐ రవిచంద్ర రెడ్డి కి పరిష్కార చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేసినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కలిమెల నర్సయ్య, ఎడ్ల నరేష్, అన్నెపు వెంకట్, మందుల సురేష్, బొమ్మగాని ఉప్పలయ్య, గుజ్జ సోమనర్సయ్య, బోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కార్తీక మాస పూజలు



**కనగల్ మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఉన్న శివునికివిగ్రహం వద్ద టెంకాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలు సమర్పించి అమ్మవారికి ఇష్టమని నైవేద్యం సమర్పించారు. కోరిన కోర్కెలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి



**హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల భూ నిర్వాసిత రైతులకు తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించాలని సోమవారం ఆర్డీవో శ్రీనివాసులను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని మగ్దుంనగర్ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు ఉద్దేశించబడిన భూములు (1041 సర్వేనెంబర్) నిరుపేద, చిన్న, సన్న కారు రైతులు ఏళ్ల తరబడి వారి కుటుంబ జీవనం కొరకు సాగు చేసుకుంటూ వస్తున్నారని,వారికి తగిన రీతిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారికి నష్టపరిహారంగా ప్రతి ఎకరా భూమికి 30 లక్షల రూపాయలు, భూమిని కోల్పోతున్న రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉమామహేశ్వరరావు గారు, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్, రంగనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద ఏళ్ల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** వంద ఏళ్ల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ పేర్కొన్నారు.శతవసంతాల ముగింపు పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్త నిర్వహించే బస్సు జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్,ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ జాతరలో రెండో విడత బస్సు జాతర ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ నేతృత్వంలో నవంబర్ 15 న ప్రారంభమై 19న చౌటుప్పల్ పట్టణంకి చేరుతున్న సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో స్వాగతం పలకాలని కోరారు.

సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పగ్గిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం,ఎఐఎఫ్ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కొండూరు వెంకటేష్, ఎల్లంకి మహేష్,టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, సుధాకర్, బిక్షపతి, నర్సింహా, కౌసల్య, పాపయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**చివ్వేంల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ హయత్ నగర్ లోని బిట్టు భాయ్ స్నేహి తుడు మారుతి అమరేందర్ రెడ్డి, చక్రధర్ రెడ్డిల నూతన గృహంలో సోమవారం గురుస్వామి నరేందర్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. ఈ పూజా కార్యక్రమంలోకడారి వెంకన్న, లోడింగ్ సతీష్, మనోజ్, దళపతి, కమల్, రైడర్ రాకేష్, వంశీ,కిట్టు స్వామితో పాటు స్వాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా కవి అందెశ్రీ మృతికి సంతాపం

కోదాడ, మేజర్ న్యూస్:ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపుడి చిన్ని ఆధ్వర్యంలో ప్రజాకవి అందెశ్రీమృతికి సంతాప సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపూడి చిన్ని మాట్లాడుతూ అట్టడుగు వాడల్లో పుట్టి అశేష ప్రజల పక్షాన పల్లవించిన వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం బాధాకరమని, ప్రజా ఉద్యమాలకు నష్టదాయకమని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ గోసను తెలంగాణకు జరుగుతున్న అన్యాయన్ని పదునైన పాటలతో పాలకులను ప్రశ్నించాడని అన్నారు.ఈ కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,సి ఈ వో యస్ యస్ రావు,పెయింటర్ బాబు,వి.నరసింహారావు,యం యస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పాల్గొన్నారు.

## స్కూల్ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (వెంకటేశ్వర నగర్ )ఆవరణ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంతో గోడకొండ్ల గ్రామానికి చెందిన యువకులు ,పూర్వ విద్యార్థులు కలిసి స్కూల్ పరిసరాలను మొత్తం శుభ్రం చేయించారు.సరస్వతీ దేవి గుడి పెయింటింగ్ వర్క్ హెచ్ఎం .కృష్ణవేణి ఉపాధ్యాయులు అన్వర్, సుదీర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేష్ సాగర్ , రాంమోహన్,బాల్ రాజ్, కరుణాకర్, గోవింద రాజు, కరుణాకర్, కృష్ణ గౌడ్, వెంకటయ్య గౌడ్, రఘు, లక్ష్మణ్ సాగర్ పాల్గొన్నారు.

## వనభోజనాల కరపత్రం ఆవిష్కరణ



**చిలుకూరు, మేజర్ న్యూస్:** చిలుకూరు మండలంలోని నియోజకవర్గ స్థాయి వనభోజనాల కార్యక్రమం పాంప్లెట్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లజాల శ్రీనివాసరావు హనుమంతరావు చిట్టిబాబు సాతులూరు గురవయ్య కోడార్ బాబు కొల్లు శ్రీనివాస్ పొందూరు నాగరాజు సంక్రాంతి రాధిక స్రవంతి రమేష్ నెల్లూరు నాగేశ్వరావు కోదాడ రాము కోళ్ల సత్యనారాయణ అలస గాని సైదయ్య దొడ్డ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం 17 రాగానే కాంటా వేసి లారీల ద్వారా మిల్లులకు ఎగుమతి చేయాలని అలాగే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రతి కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల కొరకు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసుకొని ప్రతి దరఖాస్తును నమోదు చేయాలని అలాగే దరఖాస్తు యొక్క స్టేటస్ ని లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు,ఇరిగేషన్ శాఖ కు సంబంధించి 4,సంక్షేమ అధికారికి 3,ఎంపిడిఓ లకి 2 మిగిలిన 9 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 44 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి లో అధికారులు డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,డి పి ఒ యాదగిరి, డి ఇ ఓ అశోక్, సి పీ ఓ కిషన్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, దయానందరాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీన కోదాడ పట్టణంలో జరిగే ప్రగతమహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు చందన బోయిన లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మహిళలపై అత్యాచారాలు హత్యలు సంబంధించిన వార్తలు నిత్య కృత్యమైనాయని ఆవేదన చెందారు.మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించి చంపినా నోరు మెదపని ప్రధాని బేటి బచావో బేటి పడావో అంటూ ఆకర్షణీయమైన నినాదాలు ఇవ్వడంలో ఆరితేరినాడని ఆమె వ్యంగంగా అన్నారు. నిత్యవసరాల ధరలు విపరీతంగా పెంచి,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటే విధంగా చేసిన ప్రధాని, తాను మహిళల పక్షపాతిని అని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయాలలో మహిళల పాత్ర, మానవ వికాసంలో మహిళల పాత్ర, శ్రామిక మహిళల విముక్తి కోసం అవలంబించాల్సిన విధానాలపై అవగాహన కల్పించడం కోసం ఈ నెల 16వ తేదీన కోదాడ పట్టణంలో జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అందులో మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రేష్మ, వేమునూరు పావనిస స టు నాగేంద్ర సిరికొండ శ్యామల పుల్లమ్మ బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల 20న మహాధర్నాను జయప్రదం చేయాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** చేనేత ఋణ మాఫీ, క్యాష్ క్రెడిట్ ఋణాలను మాఫీ చేయాలని, చేనేత భరోసా అమలు చేయాలని, చేనేత వస్త్ర పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న కమిషనర్ కార్యాలయం, నాంపల్లి, హైదరాబాద్ వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపు నిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో చేనేత సంఘం కార్యాలయంలో మహా ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం వలన ఉపాధి కోల్పోయి కొందరు జీవనోపాధి వెతుక్కుంటూ వలసల బాట పట్టారన్నారు. మరి కొందరు జీవన పోరాటం చేయలేక ఉరితాళ్ళకు బలవుతున్నారనీ అవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు తక్షణం ఋణ మాఫీ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.జియో టాగ్ ఉన్న చేనేత కార్మికులందరికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలన్నారు. పెరిగిన ధరల కనుగుణంగా చేనేత కార్మికులకు వేతనాలను పెంచి అమలు చేయాలని కోరారు. చేనేత వస్త్రాల పైన, ముడి సరుకులైన నూలు, రంగులు, రసాయనాలపై మరియు చేనేత చీరలపై జీరో జియస్టీ చేయాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకు రావాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళి,మునుగోడు చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు,పట్టణ అధ్యక్షుడు చిలుకూరి మధు,కార్యదర్శులు సింగం శివ, కర్నాటి రాజు,మునుగోడు పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మిరియాల మధుకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం,పలివెల అధ్యక్షులు గుర్రం రామదాసు,చేరిపల్లి రాము,మునుగోడు పెద్దలు సింగం వెంకటేశం ,క్రిష్ణయ్య, గిరిధర్ ,వారకరణం, కృష్మయ్య, గిరిధర్, పాలకిషన్ కార్మికులు పాల్గొన్నారు.

## జీపీవోలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**నడిగూడెం మేజర్ న్యూస్ :** గ్రామ పాలన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటు సేవలందించాలని నడిగూడెం మండల తహాసిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు.నడిగూడెం మండల కేంద్రంలో నడిగూడెం జిపిఓ కార్యాలయంను సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పట్ల రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా జి పి ఓ లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు గోపాలరావు, మల్సూర్, జిపిఓ లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో అక్కన్న మాదన్న నిర్మించిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో ఉమామహేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది.వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ మహోత్సవానికి మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** తెలంగాణ సహజ కవి అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఐ=. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' , అనే గీతాన్ని ఆయన రచించి చిరస్థాయిలో నిలిచిపోయారు. 'మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు' పాట కూడా పాడారు. తెలం గాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన రచించిన అనేకమైన గేయాలు రాష్ట్ర ప్రజలు, యువతను ఊరుతలూగించాయి. ప్రముఖంగా జనజాతరలో మనగీ తం జయకేతనమై ఎగురాలి' అంటూ అందెశ్రీ రచించిన గీతం యావత్ తెలం గాణ ప్రజలను మేల్కొలిపి ఉద్యమం వైపు నడిపించిందన్నారు.వారి ఆత్మకు శాంతిచేకూరాలి. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతినివ్యక్తం చేస్తున్నానన్నారు.

## సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావు నియామకం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సోమవారం హైదరాబాదులోని బీసీ భవన్ లో నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా బీసీల అంత ఐక్యంగా ఉద్యమించాలని, సూర్యాపేట జిల్లాలో బీసీల ఐక్యత కోసం కృషి చేయాలి అని బీసీల ఉద్యమంలో సూర్యాపేట జిల్లా అగ్ర బాగానే ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులు నియమించిన ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ర్యాగ అరుణ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నియోజకవర్గస్థాయి లో కమ్మ వనబోజన కార్యక్రమం ఆదివారంనాడు శ్రీ ఎర్నేని వెంకటరత్నం బాబు తోటలందు నిర్వహించడం జరుగుతుందని కరపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లజాల శ్రీనివాసరావు హనుమంతరావు చిట్టిబాబు సాతులూరు గురవయ్య కోడార్ బాబు కొల్లు శ్రీనివాస్ పొందూరి నాగరాజు సంక్రాంతి రాధిక స్రవంతి రమేష్ నెల్లూరు నాగేశ్వరావు కొడారురాము కోళ్లు సత్యనారాయణ అలస కాని సైదయ్య దొడ్డ నాగేశ్వరావుపాల్గొన్నారు.